క్లుప్తంగా

మహిళలకు ఉచిత శిక్షణ

మూసాపేట: కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లోని సోని కాంప్లెక్స్‌లో ఎస్.సంజీవరెడ్డి ఫౌండేషన్‌లో మహిళలకు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డా. ఎస్. చంద్రశేఖర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యూట్ బ్యాగుల తయారీ, బ్లౌజ్ డిజైన్, మగ్గం వర్కు, బ్యూటీషియన్, టైలరింగ్, ఎంఎస్ ఆఫీస్‌లో ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్‌తో పాటు ముద్ర లోన్‌లు ఇప్పించటానికి సహకరిస్తామని పేర్కొన్నారు. వివరాలకు ఫోన్ నం.93961 61936.

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తా

బాలానగర్: ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు తాను ఎప్పుడు ముందు ఉంటానని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. దిల్‌ఖుష్‌నగర్‌లో సీసీరోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఆయన భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాజ, కృష్ణమూర్తి, ఏఈ రషీద్, వర్కు ఇన్‌స్పెక్టర్ రాములు, కాలనీవాసులు సలాఉద్దీన్, మురళి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పైపులైన్ పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శిరీష

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ కైత్లాపూర్, కేపీహెచ్‌బీ కాలనీలో ఇటీవల జరిగిన పబ్లిక్ కాంటాక్ట్ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వాటర్ వర్క్స్ మేనేజర్ వైష్ణవి, సలోనిలతో స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబూరావు పరిశీలించారు. ప్రజలు తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. అదే విధంగా డ్రైనేజీ పైపులైన్ల పనులను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పవన్‌కుమార్, రంగమోహన్, శ్రీనివాస్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, నర్సింహ, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలి


విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్ఎఫ్‌డీ నగర కార్యదర్శి రోషన్, సన్నిత్‌రెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ: స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్ కేపీహెచ్‌బీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్లాస్టిక్ రహిత భారత్ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టారు. కేపీహెచ్‌బీ నగర కార్యదర్శి రోషన్ పాల్గొని మాట్లాడుతూ... అధిక ప్లాస్టిక్ వినియోగంతో భూ కాలుష్యం పెరుగుతుందన్నారు. ఈ ప్లాస్టిక్ వస్తువులు భూమిలో కలిసిపోవాలంటే లక్ష సంవత్సరాల సమయం పడుతుందన్నారు. ప్లాస్టిక్ 100 రకాలుగా హాని కలుగజేస్తుందన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్‌డీ కూకట్‌పల్లి విభాగ కన్వీనర్ సన్నిత్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సాక్షి,మేడ్చల్ జిల్లా: జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జ్ ఎస్కే సలీమా డిమాండ్ చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ రిలే నిరాహార దీక్షలో భాగంగా బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ఆందోళనలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం టిడబ్ల్యూజేఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందన్నారు. మీడియాపై రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు. జర్నలిస్టులపై వివక్ష చూపుతున్నారని టీడబ్ల్యూజే రాష్ట్ర సహాయ కార్యదర్శి గుమ్మడి ప్రసాద్ అన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల డిమాండ్లను నెరవేర్చాలని నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎంపల్లి పద్మా రెడ్డి కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ, శాసనసభ్యులకు వినతి పత్రాలు, జిల్లా కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర కౌన్సిలింగ్ సభ్యులు యావపురం రవి,పటేల్ నరసింహ యాదవ్ , మండపాక కళ్యాణ చక్రవర్తి తెలిపారు.అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు బెలిదే అశోక్, శివకుమార్, దేవేందర్, విష్ణు మోహన్, ఎస్.శివకుమార్, డేవిడ్ రాజ్, యాట రాజు, వినోద్, సాయిరాజ్, వెంకట్, శ్రీనివాసరావు, నరేష్, రాము, పరుశురాం, నిరంత్, ఉపేందర్, శ్రీను, వినోద్ కుమార్, ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉదాసీన్‌లో వైభవంగా భూమిపూజ




కూకట్‌పల్లిలోని ఉదాసీన్ మఠం భూమిలో సాధు సంతువుల నివాసం

- మఠం భూముల్లో ప్రారంభమైన పూజలు
- మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు
- అందరూ ఆహ్వానితులే: మఠం ఛైర్మన్ శ్రీరఘు మునీజీ



కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని శ్రీ ఉదాసీన్ మఠానికి చెందిన సుమారు 540 ఎకరాల భూమిని దైవిక, సామాజిక, సేవా కార్యక్రమాలకు వినియోగించేందుకు మఠం నిర్వాహకులు బుధవారం భూమి పూజా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజుల పాటు 60 మంది వేదపండితుల మంత్రోచ్చరణ నడుమ పూజాలు నిర్వహించనున్నారు. గణపతి పూజలో సంకల్పం, దీక్షాధారణం, యాగశాల ప్రవేశం, ఋత్విక్ వరణ, వేద పండితులచే చతుర్వేద పారాయణం, హోమం, హవణం, గణపతి హోమం, తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

◆ సాధు సంతువుల నివాసం, వేద పాఠశాల, యాగశాల, గోశాల నిర్మాణానికి మొదటి దశలో పనులు చేపట్టనున్నారు. ఎంతో చరిత్ర కలిగిన శ్రీ పంచాయితీ అఖాడ బడా ఉదాసీన్ మఠం ఛైర్మన్ శ్రీరఘుమునీజీ ఆధ్వర్యంలో మఠం ప్రతినిధి రామకృష్ణ దంపతుల చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు మొదటి రోజు ఘనంగా నిర్వహించారు. ఈ భూమి పూజా కార్యక్రమానికి ప్రజలందరూ ఆహ్వానితులేనని మఠం నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు హాజరయ్యే ప్రజలందరికీ చక్కటి ఏర్పాట్లను చేపట్టారు.

నేటి పూజా కార్యక్రమాలు..

స్వామివార్ల ప్రత్యేక అలంకరణ, ఆరాధనతో పాటు నవగ్రహ వాస్తు పూజలు, వేదహవనం, చతుర్వేద పారాయణం, హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ విధంగా పలు పూజలు శుక్రవారం వరకు జరుగుతాయి.

రేపటి పూజలు

శుక్రవారం చివరి రోజు పూజాకార్యక్రమాల్లో భాగంగా సుదర్శన హోమం, పూర్ణాహుతి, భూమి పూజ, వేద పండితుల, మహాస్వామీజీల ఆశీర్వచనం, మార్గదర్శన ప్రవచన కార్యక్రమాలు ఉంటాయి. అనంతరం తీర్థ ప్రసాద, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని ఉదాసీన్ మఠం నిర్వాహకులు పేర్కొన్నారు.

ఘనంగా ఏర్పాట్లు..

మూడు రోజుల పూజా కార్యక్రమాలను పురస్కరించుకొని ఏర్పాట్లు ఘనంగా చేపట్టారు. వర్షం వచ్చినా ఏ మాత్రం ఇబ్బంది లేకుండా అతి పెద్ద యాగశాలను నిర్మించారు. వేద పండితులు, స్వామీజీలు, సుమారు రెండు వేల మందికి సరిపడా వేరు వేరుగా భోజన శాలలు నిర్మిస్తున్నారు. చివరి రోజుల భూమి పూజా కార్యక్రమానికి ఆహుతులతో పాటు సామాన్య ప్రజానీకం కూడా పాల్గొనే అవకాశం ఉండటంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బారీకేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. చివరి రోజున హాజరయ్యే ప్రతి ఒక్కరికి తీర్థ ప్రసాదం, అన్న సంతర్పణ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

తరలిరానున్న ప్రముఖులు..

దేశంలో పేరు పొందిన మఠం కావడంతో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోని సాధువులు, స్వామీజీలు భూమి పూజా కార్యక్రమంలో పాల్గొనేందుకు రానున్నారు. పూర్తిగా దైవిక, సామాజిక సేవా కార్యక్రమాలకే పరిమితమైన ఉదాసీన్ మఠం కూకట్‌పల్లి నగరంలోనే అతి పెద్ద దైవిక సేవా కేంద్రంగా విలసిల్లనుంది.

మరో పర్యాటక కేంద్రంగా ఉదాసీన్ మఠం..

నగరంలోని కేబీఆర్ పార్కును మించిపోయేలా వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌ల నిర్మాణం, యోగా, మెడిటేషన్ కేంద్రాలు, ప్రతి రోజు 10వేల మందికి అన్న ప్రసాద వితరణ సత్రాలు, యాగశాలలు, ఉచిత వైద్య కేంద్రాల నిర్మాణం వంటివి చేపట్టడం ద్వారా ప్రతిష్టాత్మకమైన ఉదాసీన్ మఠం సేవలను మరింత విస్తృతం చేయాలని మఠాధిపతి శ్రీ రఘుమునీజీ పేర్కొన్నారు. అనాథ పిల్లల కోసం ఆశ్రమం కూడా నిర్మించనున్నారు. పూర్తి స్థాయిలో దైవిక, సామాజిక సేవా కార్యక్రమాలు అందుబాటులోకి వస్తే రాబోయే రోజుల్లో కూకట్‌పల్లిలోని ఉదాసీన్ మఠం మరో పర్యాటక కేంద్రంగా మారనున్నది.




వేద పాఠశాల, యాగశాల, గోశాల నిర్మాణానికి మొదటి దశ పనులకు పూజలు చేస్తున్న సాధువులు

రెండు నెలల్లో చెరువు సుందరీకరణ పనులు పూర్తిచేస్తాం


రంగధాముని చెరువు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మూసాపేట: రంగధాముని చెరువు సుందరీకరణ పనులను బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువు సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. వినాయక నిమజ్జనం ఇక్కడ ఎక్కువగా నిర్వహిస్తారని, నిమజ్జనాలకు ఎటువంటి ఆటంకం లేకుండా సరైన స్థలం వదిలి సుందరీకరణ పనులను చేపట్టాలని సూచించారు. మరో రెండు నెలల్లో చెరువు సుందరీకరణ పూర్తవుతుందని తెలిపారు. కూకట్‌పల్లిలోని రంగధాముని చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా, ఒక పర్యాటక ప్రదేశంగా మారుస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

అల్లాపూర్ డివిజన్‌లో..

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ దగ్గరలో ఉన్న బోరబండ రైల్వేస్టేషన్ ప్రాంతాన్ని బుధవారం ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ సబిహా బేగంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ దగ్గర చెత్తాచెదారం పేరుకుపోవడంతో తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, వీరారెడ్డి, జ్ఞానేశ్వర్, వినాయకరావు, అరుణ్, జ్యోతి, ఇస్మాయిల్, మోయిజ్, సంజయ్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యా విలువలు పెంచేందుకు పీజీఎఫ్ కృషి


విశిష్ట ఇంజనీర్, విశిష్ట పరిశోధక ఫెలోషిప్ అవార్డులను విడుదల చేస్తున్న పీజీఎఫ్ అధ్యక్షుడు చంద్రశేఖరయ్య

కేపీహెచ్‌బీకాలనీ: జాతీయ స్థాయిలో విద్యా విలువలను పెంపొందిచే విధంగా పీపుల్స్ గవర్నెన్స్ ఫోరం (పీజీఎఫ్) పనిచేస్తుందని బుధవారం సంస్థ అధ్యక్షుడు జేఎన్‌టీయూహెచ్ ప్రొఫెసర్ చంద్రశేఖరయ్య తెలిపారు. ఈ సందర్భంగా నేటి సమాజంలో సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ ఉన్నతస్థాయి విద్యాలయాల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. జాతీయ విద్యా విధానంలో విలువలను పెంపొందించే దిశలో పీజీయఫ్ ద్వారా చేస్తున్న కృషిని వివరించారు. నేటి ఉన్నత విద్యా వ్యవస్థలో మేటి భారత జాతీయ విలువలు మరింతగా పాదుపర్చాలన్నారు. పెయిర్స్ ఫౌండేషన్ అనుసంధానంగా పీపుల్స్ గవర్నెన్స్ ఫోరం త్వరలో జాతీయ సదస్సును నిర్వహించ తలపెట్టించదని సైబర్ పోలీసింగ్ బృంద సభ్యులు స్నేహలత, మాలతి వినోద్, ఇందుశ్రీజ, రవికుమార్, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ శ్రీహరిరావు తెలిపారు. పెయిర్స్ పౌండేషన్, విద్య, వైజ్ఞానిక, సాంకేతిక సంస్థానం అనుసంధానిత విశిష్ట ఇంజనీర్, విశిష్ట పరిశోధక ఫెలోషిప్ అవార్డులను విడుదల చేశారు.

మహిళలను ట్రాప్ చేసి వేధిస్తున్న వ్యక్తి అరెస్టు


నిందితుడు చంద్రశేఖర్

కేపీహెచ్‌బీకాలనీ: వెయిట్ లాస్ ఉత్పత్తుల మార్కెటింగ్ పేరుతో ఒంటరి మహిళలను ట్రాప్ చేసి వీడియో కాల్స్ రికార్డ్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని కేపీహెచ్‌బీ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. సీఐ కిషన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... హెర్బా లైఫ్ కంపెనీలో మార్కెటింగ్ మేనేజర్‌గా పనిచేసే వక్కలపాటి చంద్రశేఖర్ బరువు తగ్గించుకునేందుకు తన వద్దకు వచ్చే మహిళలతో చనువు పెంచుకొని వీడియో కాల్స్ మాట్లాడే వాడు. ఆ వీడియోలను రికార్డ్ చేసి ఓ మహిళను బ్లాక్ మెయిల్ చేస్తూ వారి వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసే వాడు. చంద్రశేఖర్ వేధింపులు తట్టుకోలేక బాధితురాలు కేపీహెచ్‌బీ పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు చంద్రశేఖర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

గతంలోనూ ఇవే పనులు..

గతంలో రాయదుర్గం పరిధిలో ఓ మహిళను ట్రాప్ చేసి వీడియో కాల్స్‌తో లొంగదీసుకున్నారు. రూ.2కోట్ల వసూలు చేసి ఆమెపై హత్యాయత్నానికి పాల్పడటంతో పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించినట్లు సమాచారం. తాను అత్యంత ధనవంతుడినని బిల్డప్‌తో పలు మ్యాగజైన్లలో కథనాలు వచ్చినట్లుగా నమ్మించి చంద్రశేఖర్‌నగర పరిధిలోని మహిళల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు అభియోగాలు ఉన్నాయి. మహిళలు కొత్త వారితో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు పంచుకోవటం , న్యూడ్ కాల్స్ మాట్లాడటం లాంటివి చేయటం తగదని పోలీసులు సూచిస్తున్నారు.

ఘనంగా ప్రతిభ కళాశాల వార్షికోత్సవం



కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని ప్రతిభ డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం కళాశాల 20వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ అక్షయ, అకాడమిక్ ఇన్‌చార్జి అపర్ణ ఐఏఎస్ అకాడమీకి అంకురార్పణ చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈ అకాడమీలో మూడేళ్ల డిగ్రీతో పాటు 3 సంవత్సరాల ఐఏఎస్ కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ఆటపాటలతో ఉర్రూతలూగించారు. ప్రతిభ కనబర్చిన ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

బ్లూ జీన్ ఇన్‌ఫెర్టిలిటీ సొల్యుషన్స్‌లో తనిఖీలు


రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని బ్లూజీన్ ఇన్‌ఫెర్టిలిటీ సొల్యుషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో బుధవారం వైద్య అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ బృందం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. బ్లూ జీన్ యాజమాన్యం అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ (రెగ్యులేషన్) బిల్లు 2021లోని కొన్ని సెక్షన్లను ఉల్లంఘించినట్లు విచారణలో తేల్చారు. కౌన్సిలింగ్ నిర్వహించటం ఇన్-విట్రో ఫెర్టిలైజేషన్-ఎంబ్రియో ట్రాన్స్‌ఫర్, గర్భాశయ గర్భాదారణ, ఇంట్రా సైటోప్లాస్మిక్ స్పెర్మ్ ఇంజెక్షన్ వంటివి నిర్వహిస్తున్నారని తెలిపారు. తదుపరి నోటీసులు జారీ చేసే వరకు సేవలు నిలిపివేయాలని అధికారులు ఆదేశించారు. ఏ ఆస్పత్రి అయినా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు.

తండ్రి మృతిని తట్టుకోలేక..

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

జవహర్‌నగర్: తండ్రి మృతిని తట్టుకోలేక ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. జవహర్‌నగర్ కార్పొరేషన్ అంబేద్కర్‌నగర్ సత్యనారాయణ కాలనీలో సదల బాలకృష్ణ కుటుంబసభ్యులతో కలిసి నివసిస్తున్నారు. ఏప్రిల్ 12న బాలకృష్ణ తండ్రి లింగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటినుంచి మనస్థాపానికి గురైన బాలకృష్ణ నెల 2న తనకు బతకడం ఇష్టం లేదని భార్య, కుమారుడికి ఫోన్ చేసి చెప్పాడు. దీంతో ఆందోళనకు గురైన వారు పక్కింటి వారికి సమాచారం అందించారు. ఉరేసుకుని కనిపించడంతో వారు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చర్చిని ప్రారంభించుకోవటం సంతోషంగా ఉంది

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ


ఆరాధన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు, పాస్టర్ మోజెశ్

ఆల్విన్‌కాలనీ: డివిజన్ పరిధిలోని జయశంకర్‌నగర్ కాలనీలోని నిస్సీ ఫెయిత్ చర్చి నూతన మందిర ప్రతిష్ఠ ఆరాధన బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్‌లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, జగన్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతనంగా చర్చిని ప్రారంభించుకోవటం సంతోషంగా ఉందన్నారు. యేసుక్రీస్తు దయతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. పాస్టర్ మోజెస్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, పోశెట్టి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ భవానీనగర్‌లోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహేంద్ర స్వామి దేవస్థానంలో బుధవారం శ్రీగోవిందమాంబ సమేత వీరబ్రహేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం వేడుకగా జరిగింది. విశ్వకర్మ, గాయత్రి మాత, గణపతి, స్పటిక మల్లికార్జునస్వామి, అయ్యప్పస్వామి విగ్రహాలతో పాటు నవగ్రహ ప్రతిష్ఠాపన వేద మంత్రోచ్చరణ నడుమ జరిగింది. జగద్గురు డాక్టర్ శ్రీకాంతేంద్రస్వామి ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, అఖండ జ్యోతి ప్రజ్వాలన, గణపతి పూజ, పుణ్యాహవచనం, కంకణధరణ, అంకురార్పణ, ప్రధాన కలశపూజ, మంటపారాధనలు, యంత్ర పూజలు, జపాలు, మంత్రపుష్పం జరిగాయి. యాగశాలలో ఏర్పాటు చేసిన ఐదు యజ్ఞహోమాల కార్యక్రమాలు అద్భుతంగా కనులపండగగా నిర్వహించారు. ఈ పూజలలో భవానీనగర్ వాసులు, విశ్వబ్రహ్మణులు, ఆలయ కమిటీ నిర్వాహకులు సేవలు అందించారు. ఈనెల 5వ తేదీ వరకు జరిగే పూజలో కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, రాష్ట్ర విశ్వకర్మ నేతలు పాల్గొంటారని కమిటీ సభ్యులు తెలిపారు.


వీరబ్రహేంద్ర స్వామి దేవస్థానంలో కలశపూజ


ప్రతిష్ఠాపన చెయ్యనున్న విగ్రహాలకు పూజలు

'రాజకీయాలు తప్ప ప్రజల కష్టాలు పట్టించుకోవటం లేదు'

గడపగడపకు బీజేపీ కార్యక్రమంలో రవికుమార్‌యాదవ్

ఆల్విన్‌కాలనీ: గడప గడపకు బీజేపీ కార్యక్రమం బుధవారం వివేకానందనగర్ డివిజన్‌లో కొనసాగుతోంది. బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి, సీనియర్ నాయకులు మాధవరం కాంతారావు, అద్వానీ సూర్యారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావులతో కలిసి రవికుమార్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా రవికుమార్‌యాదవ్‌మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు తప్ప ప్రజల కష్టాలను పట్టించుకొని వాటి పరిష్కారం కోసం మార్గం చూపటం లేదన్నారు. హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని అధికారం చేజిక్కించుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు ఇంటింటికి తిరుగుతున్నానని ఒకసారి అవకాశం కల్పిస్తే తప్పకుండా శేరిలింగంపల్లి ముఖ చిత్రాన్ని మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్‌రావు, కో కన్వీనర్ మణిభూషణ్, నరేందర్ రెడ్డి, కల్పన ఏకాంత్ గౌడ్, శ్రీహరి యాదవ్, పర్వతాలు యాదవ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాలనీ కాంటాక్ట్


పి:రామ్‌నరేష్ నగర్‌లో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రామ్‌నరేష్ నగర్‌లో బుధవారం కాలనీ కాంటాక్ట్ కార్యక్రమం జరిగింది. కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అధికారులతో కలిసి బస్తీల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కాలనీలో పేరుకుపోయిన సమస్యలను అధికారులకు వివరించి పరిష్కరించుకోవాలని సూచించారు. అధికారులు ఏఈ హరిసింగ్, వర్కు ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కమ్యూనిటీ ఆర్గనైజర్ ముస్తఫా, హార్టికల్చర్ దాసు, డ్రైనేజీ సూపర్‌వైజర్ నరేందర్, వీధి లైట్ల సూపర్‌వైజర్ కుమార్, లైన్‌మెన్ కాళి, ఎస్ఎఫ్ఏ శ్రీకాంత్ పాల్గొన్నారు.